manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 224 | గురువారం | 13.02.2025



# ‘మత్తు’ వీడాలి

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- వరంగల్‌లో ఉత్సాహంగా 2 కే రన్

యువత మత్తుకు దూరంగా ఉండాలని, సరదాగా డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచం మైదాన్ చౌరస్తా నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు.

- మన చౌరాస్తా, వరంగల్ ప్రతినిధి

- వివరాలు 2, 3వ పేజీల్లో



మహిళా కానిస్టేబుల్

## మృతి

- కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స

2



## జనగామలో అగ్నిప్రమాదం

- కాలిబూడిదైన జై భవానీ ఎలక్ట్రికల్ షాపు
- రూ.50 లక్షల వరకు ఆస్తి నష్టం

4 లో



3

## మన హక్కులపై అవగాహన ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్



శివరాత్రి ఏర్పాట్లు

4

## పక్కాగా ఉండాలె

- డీసీపీ రాజమహేంద్ర నాయక్



పోరాడే గొంతులను

4

## గెలిపించండి

- సీపీఎం నేతల పిలుపు

# ఉత్సాహంగా.. 2కే రన్


DECIDE YOUR FUTURE


BUILD A BRIGHT FUTURE














BREAK FREE FROM DRUGS,
BUILD A BRIGHT FUTURE


INDIAN MEDICAL ASSOCIATION
SAY NO TO DRUGS




BREAK FREE FROM DRUGS,
BUILD A BRIGHT FUTURE
SAY NO





Local News



# యువత మత్తుకు దూరంగా ఉండాలి

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- వరంగల్‌లో ఉత్సాహంగా 2 కే రన్
- డ్రగ్స్ నిర్మూలనపై టీఎస్ జేయూ పోరాటం అభినందనీయం

**మన చౌరాస్తా, వరంగల్ ప్రతినిధి :** యువత మత్తుకు దూరంగా ఉండాలని, సరదాగా డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచం మైదాన్ చౌరస్తా నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ జా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్‌యూజే (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లతో కలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలయ్యే మత్తు మందుల అలవాట్లు యువత పాలిట శాపాలుగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విషవలయంలో చిక్కుకుంటున్న యువత భవిష్యత్ సర్వనాశనం అవుతోందన్నారు. డ్రగ్స్ వ్యసనాలను వదులుకోలేని కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని బయట పడేసేందుకు సామాజిక సంస్థలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా టీఎస్‌జేయూ చేస్తున్న కృషిని కొనియాడారు.

### కుటుంబాలు చిన్నాభిన్నం..

టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మన రాష్ట్రంతో పాటు ప్రపంచాన్ని గడగడలాడిస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు . మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల మన మానసికంగా, శారీరకంగా కుంగుబాటుకు లోనవుతామని తెలిపారు. డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయని అన్నారు. డ్రగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డు పడతాయన్న విషయం గురించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోటి మందిని చైతన్యవంతం చేయాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా వరంగల్ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తామని చెప్పారు. దశలవారీగా అన్ని జిల్లాలలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

### ఇది ఒక సామాజిక బాధ్యత

టీఎస్ జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులుగా కేవలం వార్తలు రాసేందుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి మద్దతుగా డ్రగ్స్ వినియోగంపై టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ సంస్థల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి అతిథులను స్వాగతించి శాలువా మెమొంటోతో సత్కరించారు. కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, వరంగల్ తహసీల్దార్ ఎండి ఇక్బాల్, కేఎంసీ ప్రిన్సిపాల్ రామ్ కుమార్ రెడ్డి, సీఐలు షుకూర్, తుమ్మ గోపి, జూపల్లి వెంకటరత్నం, ఒంటేరు రమేష్, ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, నార్కోటిక్ సీఐ రవీందర్, వరంగల్ డీపీఆర్వో అయూబ్ ఆలీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ హరిసింగ్, ఎన్.సి.సి అధికారి కెప్టెన్ డా సతీష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, కాకతీయ మెడికల్ కళాశాల జూడ అసోసియేషన్ బాధ్యులు, టీఎన్జీవోస్ బాధ్యులు రాజేష్, లయన్స్ క్లబ్ సభ్యులు రాజగోపాల్, మరియు యువజన సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని వర్గాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ములుగు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రాజు వర్ధన్, రంజిత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జనగామ జిల్లా అధ్యక్షులు ఉప్పలంచి నరేందర్, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల టీఎస్‌జేయూ యూనియన్ బాధ్యులు ముత్యం ముఖేష్ గౌడ్, మహమ్మద్ రియాజ్, జి ఆంజనేయులు, మెరుగు విష్ణుమోహన్ పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ బాధ్యతలు తోకల అనిల్ కుమార్, నాగపురి నాగరాజు, రావుల నరేష్, వరంగల్ జిల్లా కమిటీ బాధ్యులు కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి, లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, నీరుటి శ్రీహరి, కౌడగాని మోహన్ రావు, అడప అశోక్, అవినాష్, భాగ్య, రాజు, సురేష్, కమల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### మత్తుతో జీవితం చిత్తు..

**- కమిషనర్ అశ్విని తానాజీ**

వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి యువత భవితవ్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందన్నారు. దేశ అభివృద్ధికి తోడ్పడాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి వారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జన్మలకంటే మానవజన్మ ఎత్తడం అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని కలలు కనాలి, వాటిని నిజం చేసుకోవడానికి అనునిత్యం కృషి చేయాలన్నారు. కానీ కొందరు డ్రగ్స్ మహమ్మారి ఊబిలో చిక్కుకోవడం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు.





# హక్కులపై అవగాహన ఉండాలి

**జనగామ, మన చౌరాస్తా :** రాజ్యాంగం కల్పించన హక్కులపై విద్యార్థులకు అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంఆ జడ్జ్ విక్రమ్ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకుని ఉండాలన్నారు. అలాగే హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి విద్యార్థులకు వివరించారు. బయట తెలియని వ్యక్తులతో ఎక్కువ మాట్లాడరాదని, వారు ఏమి ఇచ్చిన తీసుకోరాదన్నారు. ఎక్కువ సమయం విద్య కోసమే కేటాయించాలని సూచించారు. చదువు ఎంత ముఖ్యమో ఆటలు, వ్యాయామం కూడా అంతే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చంద్రమౌళి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం రవీంద్ర, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.



# స్వామివార్ల సేవలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రురు శివారులో శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అభివృద్ధి, శాంతి, సమృద్ధి కోసం స్వామి ఆశీర్వాదాలు తీసుకున్నానని ఆమె తెలిపారు. గ్రామంలో కొమరవెల్లి మల్లన్న పట్నానికి వెళ్లి మల్లన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, భక్తులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# మహిళా కానిస్టేబుల్ మృతి



**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పోలీసు స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ పైసా స్వప్న (30) అనారోగ్యంతో బుదవారం మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన స్వప్న గత మూడు సంవత్సరాలుగా చేర్యాల పోలీసు స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు చేర్యాల పోలీసులు తెలిపారు. స్వప్నకు ఇద్దరు అబ్బాయిలు ఉండగా చిన్న అబ్బాయి నాలుగు నెలలు వయసు ఉండటంతో మరణవార్త కుటుంబ సభ్యులను, పోలీసు సిబ్బందితో పాటు పలువురిని కలచివేసింది.



# సిద్ధులగుట్టను పరిశీలించిన ఏసీపీ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం కొడ్వటూర్ సిద్దుల గుట్టలో జరుగుతున్న మహా శివరాత్రి వేడుకల ఏర్పాట్లును వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ బుధవారం పరిశీలించారు. అంతకుముందు పోచన్నపేటలో పర్యటించారు. అక్కడ ర్యాంపు మార్గం తవ్వాలని ఆదేశించారు. ఆయన వెంట నర్మెట్ట సీఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్సై హమీద్ ఉన్నారు.

# రుణం చెల్లించాలని బ్యాంకు అధికారుల ఒత్తిడి

**పాలకుర్తి (కొడకొండ్ల), మన చౌరాస్తా:** జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామంతో పాటు మండలానికి చెందిన కొందరు రైతులు స్టేషన్ ఘన్ పూర్ డీసీసీబీ బ్యాంకు నుంచి పాడిపరిశ్రమ కోసం రుణం తీసుకున్నారు. గ్రూపులుగా 2021లో పదిమంది రైతులు రూ.8.72 లక్షల వరకు రుణం తీసుకొని పంచుకున్నారు. తిరిగి చెల్లించే క్రమంలో కొందరు రైతులు వాయిదాలను కట్టలేదు. కానీ బ్యాంకు అధికారులు చెల్లించని వారికి నోటీసులు ఇచ్చి రికవరీ చేయాలని ప్రయత్నాలు చేశారు. ప్రేమలత కుటుంబానికి నోటీసులు ఇవ్వడానికి వెళ్లగా.. అధికారులు, కుటుంబ సభ్యులకు మధ్య గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో కుటుంబ యజమాని ఆగ్రహించి రుణం కట్టడం ఇబ్బందిగా ఉందని, ప్రస్తుతం గేటు తీసుకెళ్లాలని సూచించారు. తానే స్వయంగా గేటుని తీసి అప్పజెప్పే ప్రయత్నం చేశారు. గేటును జప్తు చేయాలని నినాదాలు చేస్తూ అక్కడే ఉన్న ట్రాక్టర్‌లో వేశారు. చివరకు అధికారులు రుణం సకాలంలో కట్టాలని చెప్పి వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బ్యాంకు అధికారులను వివరణ కోరగా నోటీసులు ఇవ్వడానికి వెళ్లామని సమాధానమిచ్చారు.



# పోరాడే గొంతుకలను గెలిపించండి

**చేర్యాల, మన చౌరాస్తా :** సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సీపీఎంను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. చేర్యాలలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ పోరాడే గొంతుకలను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించాలని, ఉపాధి హామీ కూలీల సమస్యలపై, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం గిట్టుబాటు ధరలు కల్పించాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలు, బీడీ కార్మికులు, హమాలి, భవన నిర్మాణ మొదలగు సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఎం అభ్యర్థులను రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, బండ కింది అరుణకుమార్, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



# జనగామలో అగ్నిప్రమాదం

- **కాలిబూదిదైన జై భవానీ ఎలక్ట్రికల్ షాపు**
- **రూ.50 లక్షల వరకు ఆస్తి నష్టం**

**జనగామ క్రైం, మన చౌరాస్తా :**

జనగామ జిల్లా కేంద్రంలో మరోసారి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. బుధవారం రాత్రి 11 తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో ఉన్న జై భవానీ ఎలక్ట్రికల్, హార్డ్వేర్, పెయింట్స్ దుకాణం నిర్వాహకులు బుధవారం రాత్రి 10 గంటల తర్వాత షాపు మూసేసి వెళ్లిపోయారు. 11 గంటల తర్వాత దుకాణంలో మంటలు చెలరేగి పొగలు రావడంతో స్థానికులు గమనించి పోలీసు, ఫైర్ ఆఫీసర్లకు సమాచారం ఇచ్చారు. వెంటనే వచ్చిన వారు మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రూ.50 లక్షలకు పైగానే ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేశారు. ఘటన స్థలాన్ని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చేతన్ నితిన్ , జనగామ సీఐ దామోదర్ రెడ్డి, నర్మెట్ట సీఐ అబ్బయ్య పరిశీలించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కాగా, షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది.



### వరుస ప్రమాదాలతో వణుకు..

జిల్లా కేంద్రమైన జనగామలో ఇటీవల కాలంగా వరుస అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గతేడా అక్టోబర్‌లో జిల్లాలోని సిద్ధిపేట రహదారిలో శ్రీలక్ష్మి షాపింగ్ మాల్, విజయ బట్టల దుకాణంలో అగ్నిప్రమాదం జరి పెద్ద ఎత్తున నష్టం జరిగింది. అలాగే కొన్ని రోజు ఓల్డ్ బీట్ బజార్, రైల్వే స్టేషన్ ఏరియాలో రెండు దుకాణాల్లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలు మరువక ముందే మళ్లీ బుధవారం జై భవానీ ఎలక్ట్రికల్ షాపులో ప్రమాదం జరుగడం స్థానికంగా కలకలం రేపుతోంది.

# ఆత్మ విశ్వాసం విజయానికి తొలి మెట్టు

- **మోటివేషనల్ వక్త లయన్ ఏ. కోటిరెడ్డి**



జనగామ, మన చౌరాస్తా : విద్యార్థులలో ఆత్మవిశ్వాసం దృఢంగా ఉంటే విజయం వారి స్వంతం అవుతుందని ప్రముఖ మోటివేటర్ ఉపన్యాసకులు లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ అన్నపరెడ్డి కోటిరెడ్డి అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ల సంయుక్త ఆద్వర్యంలో 9, 10 వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన విద్యా సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ అధ్యక్షుడు లయన్ వై.సంజీవరెడ్డి అధ్యక్షతన సాయిరాం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ పాఠశాలల నుంచి వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడుతూ వారికి ఉపయుక్తంగా ఉండే అనేక విషయాలు ఆసక్తికరంగా కోటిరెడ్డి బోధించారు. ఎవరైనా తమ కోరిక మేరకు లక్ష్య నిర్దేశం చేసుకొని తదనుగుణంగా శ్రమిస్తే ఫలితం సుసాధ్యమేనన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలు సాధించాలనే సంకల్పం సాధించాలంటే సెల్ఫోన్ చాటింగ్, సినిమాలు చూడడం, క్రికెట్ ఆడడం, కేబుల్ టీవీకి హత్తుకోవడం లాంటి నాలుగు "సి" లు మానాలని తద్వారా వారిలో డిజైర్, డిసిప్లిన్, డైరెక్షన్, డిటర్మినేషన్, డెడికేషన్ లాంటి అయిదు "డి" తో కూడిన మంచి స్వభావాలు అబ్బీ ఎనర్జీ, ఎఫెక్ట్సెన్, ఎఫిసియేన్సీ పెరిగి ఆనందంగా ఉండగలరని అన్నారు. ఈ కార్యక్రమం మూల సూత్రధారి పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రస్తుతం విద్యార్థులకు అవసర సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు అంగీకారం తెలిపిన క్లబ్ ల సారథులు ను అభినందించారు. స్థానిక లయన్స్ క్లబ్ లు జనగామ, ఆబాద్, మిలీనియం, సూర్య, శ్రీ సాయి, బి బాయ్స్, కింగ్స్ క్లబ్ లు నిర్వహించిన ఈ సదస్సులో ఏకశిల పబ్లిక్, ఫౌండేషన్, శ్రీ ఆరోబిందో, గౌతమి మోడల్, గీతాంజలి, సేజ్, నారాయణ, సెయింట్ మేరీ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన వక్త లయన్ కోటిరెడ్డి నీ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా.డి.లవకుమార్ రెడ్డి పరిచయం చేశారు. కార్యక్రమంలో రీజియన్ ఛైర్మన్లు కలువల భాస్కర్ రెడ్డి, చందుపట్ల రవీందర్ రెడ్డి, జోన్ చైర్మన్లు శ్రీభాష్యం రఘు, పజ్జూరి జయహరి, జిల్లా అదనపు కార్యదర్శులు క్రిష్ణ జీవన్ బజాజ్, శ్రీరాం శ్రీనివాస్, మిలీనియం అధ్యక్షుడు నర్సయ్య, సూర్య క్లబ్ అధ్యక్షుడు నల్ల యాదగిరి, ఆబాద్ అధ్యక్షుడు డా. పి.నాగేశ్వర రావు,బి బాయ్స్ అధ్యక్షుడు డా. డి. శివ శంకర్ రావు, కింగ్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వి. రంజిత్ కుమార్, శ్రీ సాయి అధ్యక్షుడు జి. రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు చంద్రగిరి ప్రసాద్, అల్లాడి ప్రభాకర్ రావు, సి. ఉపేందర్ రెడ్డి, ఇ. ప్రభాకర్ రెడ్డి, టి. వెంకట నారాయణ, టి . కృష్ణా రెడ్డి, కె. ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.